**కథానిక:**

# ప్రపితామహులు

ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకి సింహాచలం బస్సు స్టాండుకువచ్చి బస్సు ఆగింది.

కూలీల ఆక్రందనలూ, రోడ్డుధూళీ రేగి, ఆగినతర్వాత బస్సులోంచి దిగారు — తెలుగు లెక్చరర్ శాస్త్రి...మరి ఎనమండుగురు విద్యార్థులు.

రెండు థెర్మాఫ్లాస్కులు, రెండు సిగరెట్ టిన్నులు ఒక చేతిసంచీమాత్ర సహాయులైన వారి అవతరణం చూడగా, ఏదో ఉత్సాహ యాత్రకు బయల్దేరి ఉంటారని తెలుస్తూనేవుంది.

పూర్వదేవాలయాలు, శిలాశాసనాలు, క్షేత్రాలూ అంటే శాస్త్రిజీకి అమితప్రీతి.

కాలేజీకి లెక్చరర్ గా వచ్చి కొద్దిరోజులుమాత్రం అయింది. పడుచువారు. ఇంకా కాలేజీ అనారోగ్యవర్తనంలో దిగనందువల్ల పాత ఉపాధ్యాయుడి మొహం పడలేదు. చదువుకునే పిల్లలతో సజీవంగా నవ్వుతారు. పిల్లలకు ఆయనవద్ద దొంగ భయంగాని, దుర్వినయంగాని లేవు. చాలా చనువైన అన్నగారి దగ్గరలా ఉంటారు.

వారానికొకటిగా చుట్టుపట్లుండే ప్రాచీనదేవాలయాలు, శిలాశిల్పాలను, సుందరపర్వతప్రదేశాలను, పిల్లలతో వినోదయాత్రగా వెళ్లిచూడ్డం, పురాణ భారత వైభవాన్ని వ్యాఖ్యానించడం శాస్త్రిగారికి పరిపాటయింది.

ఈవారం సింహాచలం ఎక్స్కర్షన్ వేసుకున్నారు.

'ముందుగతి కానవే చిలుకా' అని తలకుచుట్టుకున్న పులెన్ కంఫర్టు తీసి 'మధు' పాడుతూ ఆవలించాడు.

"ముందుగతికే ముందిలే? అదిగో ఎదురుగా కాఫీ ఫలహారశాల- పదండి" అన్నాడు భద్రం. "ఒన్నే కాలణా, రెండిడీ...కప్పు కాఫీ" అని బిగ్గరగా వినబడుతున్నాయి.

"అరవం అరవం అంటూ ఎంతగా అరుస్తారోయ్ ఈ........లు" అంటూ శాస్త్రిగారు శిష్యాళితో కాఫీ క్లబ్బులో ప్రవేశించారు.

* * *

అరగంటలో కాఫీలు పూర్తయ్యాయ్.

శాస్త్రిజీ హోటల్ ప్రక్క కిళ్లీకొట్టులో అప్పుడే తాజాగా కట్టబడిన కిళ్లీ ఒకటి నములుతూ, "ఏమోయ్! పెట్రోల్ పట్టించావా?" అన్నారు, కారు యజమాని పోజులో. "చిత్తం రెడీసార్!" ప్రకాశం అన్నాడు డ్రైవరులాగ, అప్పుడే కంఠదఘ్నంగా 'టీ'తో నింపిన ఫ్లాస్కు మూత పెడుతూ. కాఫీ క్లబ్బుకు పెట్రోలు బంక్ అనడం శాస్త్రిజీకి సరదాట.

"అట్టే పెళ్లి నడకలు నడవకండి. రానుపోను అయిదు మైళ్లు నడిచి మళ్లా మధ్యాహ్నం బస్సుకందుకోవాలి!" అంటూ నాలుగడుగులు ముందుకువేసి, శుభ్రమైన సిజర్ సిగరెట్టొకటి వెలిగించి, అగ్రభాగాన్ని ధూమ్రవలయాలతో నింపారు శాస్త్రిజీ.

"అదిగో మన వినోదయాత్రా స్పెషల్ తాలూకు బస్సు ఇంజన్ ఆవిరి గ్రక్కుతూ బయలుదేరింది - గెట్ రెడీ!" అంటూ కిళ్లీకొట్టులో చిల్లర లెక్క తేమలక మల్లయుద్ధం చేస్తున్న మధు ఎట్టకేలకు బయలుదేరాడు.

"ఆల్ రైట్! అయితే ఇంజన్లోంచి మాత్రమే ఆవిరి రావాలి. మిగతా పెట్టెల్లోంచి రాకూడదు." అంటూ శాస్త్రిజీ సిగరెట్ టిన్నులు రెండూ హేండుబ్యాగ్ లో పెట్టి దాచారు.

"కాని ఒక్క బస్సు ఎత్తు ప్రదేశంలో లాగలేదు. కనుక వెనకాల రెండో బస్సు కట్టుట చాలా ఉత్తమం." అని మధు పూర్వార్జిత శ్వేతకాష్టం తీసి వెలిగించాడు.

వినోదయాత్రా స్పెషల్ పొగలు గ్రక్కుతూ బయలుదేరింది.

శివరాత్రికి సింహాచలంలో గొప్ప తీర్థం జరుగుతుంది. జిల్లాల నాలుగు మూలల్నుంచీ యాత్రీకులు వస్తుంటారు.

సింహాచలదేవుడికి దగ్గరచుట్టాలైన, బైరాగులు, జంఘాలు, పురోహితులు-అపిచ వితంతువులు వచ్చి తీర్థానికి మాంచి నిండు కలిగిస్తారు.

శివరాత్రి వెళ్లిపోయి అట్టే రోజులు కాలేదు. బైరాగులు కంఠంలోతు పాతుకుని డబ్బులకోసం మహత్తు చూపే గోతులూ, అడవి అంతటా [illegible] చెట్టు క్రిందా కనపడే యాత్రీకుల వంట పొయ్యిలూ, మంచం మిఠాయి దుకాణంకోసం నరికి పారవేయగా మిగిలిన చెట్టు మొదళ్లూ, ఇంకా పూర్తిగా చెదిరిపోలేదు.

అమాయకపు అడవిపూలతో, పేరు తెలియని ఏవో సొగసు మొక్కలతో, సెలయేళ్ళతో, స్వచ్ఛమైన నల్లరాళ్లతో ఉండే అడవి అందాన్ని దుర్మార్గులు నాశనం చేస్తారు సంవత్సరానికోసారి చేరి! మహానుభావుడు నరుడు పాదం పెడితేచాలు పచ్చగడ్డి భగ్గుమంటుంది.

విద్యార్థులు, శాస్త్రిజీ, ఒక శుభ్రమైన పణుకుమీద నడుస్తున్నారు. ఒక ఫర్లాంగు మేర ఒకటే నల్ల కానాపురాయి. తీర్చిదిద్దిన తారురోడ్డులా పరుచుకుని ఉంది. కుడివైపునచూస్తే, కళ్లు తిరిగేటంత అగాధంతో- నిర్మలమైన నీటితో, కొండరాళ్ళ మీద గలగలమంటూ ఒక సెలయేరు పారుతోంది. ఉదయ సూర్యుని కిరణాలు పడి కరిగి పారే బంగారునీరులా మెరుస్తోంది. నీటికి దగ్గరగాఉన్న అడవి మొక్కలు గాలికి పూల తలలను కొద్దిగా కదుపుతున్నాయి. ఏ మూలనుంచో ప్రాతఃకాలపు చలిగాలితో అడవి మల్లెపూలవాసన గుప్ఫుమంటోంది.

శాస్త్రిజీ చటున ఆగి అన్నారు - "ఇలాం శాంత వాతావరణంలో - శీతల వృక్షచ్ఛాయల్లో మన మునీశ్వరులు వేదం పలికారు. ఉపనిషత్తులు గానంచేశారు. శాస్త్రాలు నిర్మించారు. శిష్యులకు ఉపదేశించారు. జాతి పువ్వులంగా బ్రతికున్న రోజులవి. ఇప్పుడా? — టైమ్ టేబిల్లూ, చెమట మొహాలు, కొయ్య బెంచీలూ, గుడిగుడి కుంచం పరీక్షలూ! 'పులి పొట్ట చలి

చీమల పొట్టయయ్యో'. బాగా అన్నాడు మహాకవి."

విద్యార్థులు పకపక నవ్వి ముందుకు సాగారు. ప్రదేశం సమతలంగా ఉంది. కొండవాగు దగ్గరయింది. అంతా ప్రకృతి మాత ఒడిలో పసిపిల్లల్లా మారిపోయారు.

అందులో ఎవ్వరికీ తాము బి. ఏ. చదువుతున్నామనిగాని, పట్టణంలో - కాలేజీలో చూపే నాజూకుతనం మాటగాని, జ్ఞాపకం లేదు.

భద్రం షర్టువిప్పి భుజంపై వేసుకుని నీటి దగ్గరకు దిగిపోతున్నాడు. 'మధు' కోటు ఏదో చెట్టుకొమ్మకు తగిల్చి, రెండు పువ్వులుకోసి బూరా ఊదుతున్నాడు.

ప్రకాశం, మహేశ్వర్, నారిజ ఇత్యాదులు పంచెలు ఎగగట్టి, తువాళ్లు తలకుచుట్టి, అడవి కుంకుడుచెట్లమీద ఆటలకు ఎగబడ్డారు. కామేశ్వర్ ఆ యేడాది యూనివర్సిటీ ఎగ్జామినేషన్లో ఫస్టుక్లాసు కొట్టెయ్యాలని నీటివారలంట 'సరస్వతీ ఆకు' కోసం వెతుకుతున్నాడు.

సమీపంలో చిన్న పురాతన శివాలయముంది. శాస్త్రీజీ దానిలో విశేషాలు చూడ్డానికెళ్లారు. ఎన్నాళ్ళనుంచో దానికి పూజా పునస్కారాలున్నట్టులేదు. ముఖమండపంమీది రాతి పలకలు కూలుతున్నాయి.

మండపస్తంభం మీద నాగరి లిపిలో శాసనం ఒకటి కనపడ్డది. శాస్త్రీజీ దాన్ని ఎలాగైనా చదువుదామని ప్రయత్నించారు కాని కొరుకుపడలేదు.

శివరాత్రికి వచ్చిన స్త్రీభక్తులు అరటిపళ్లు పిసికి, నందిముఖానికి రాయగా మిగిలిన చేతులను, ఈశాసనంమీద భక్తితో తుడుచుకోడం మామూలు. అరటిపండ్ల ముద్ద అక్షరాల మధ్యదూరి గడ్డకట్టి వాటిపోలికేమీ తెలియనివ్వడం లేదు.

"గర్భదరిద్రులు... నానాకశ్మలం దాని నిక్షేపంలాంటి శాసనం తగలెట్టారు" అని శాస్త్రీజీ గొణుక్కొని, దేవాలయం మెట్లమీద చదికిలబడి ఎదుటపారేవాగునూ, రంగురంగుల రెక్కల్తో శ్రావ్యంగా రొదలు చేస్తూ ఎగిరే పక్షులనూ చూస్తున్నారు.

ఇంతట్లో స్టూడెంట్సు 'అడవి' అంతా గాలించి, చూడవలసిన చెట్లుచూచి, త్రెంపవలసిన పువ్వులు త్రెంపి, జారవలసిన బండలమీదజారి, కొరకవలసిన కాయలు కొరికి, దేవాలయం దగ్గరికి చేరారు. మండపం సమీపిస్తూ ప్రకాశం ఆవేశంతో,

"ఏజోదు చిందెనో ఈరక్తగంధమ్ము,
విఠలాలయశిలావేదులందు" అన్నాడు.

మధువెంటనే అందుకున్నాడు—

"ఏముండ పరచెనో ఇటసైనుపంచెలు
తతశిలాతలిని ముద్రలు రహించు."

సహాధ్యాయులు గొల్లుమన్నారు. శాస్త్రీజీ లేచి "భేష్! బాగుందోయ్! మంచి పేరడీ! కవితాశ్రేణిలో మంచి బ్రతుకుదెరువు కనిపెట్టావు" అని కొండవాగు వైపు అడుగులు వేశారు.

అంతా హాయిగా జల్లులాడుతూ స్నానాలు చేసి ఒడ్డున ఒక మర్రిచెట్టు క్రింద విశ్రమించి, టీ త్రాగి - పొగాయుధాలు వెలిగించారు. మధ్యాహ్నం 12 దాటింది. లేచి తిరుగు ప్రయాణ సన్నాహం చేసి నెమ్మదిగా ఆటపాటల్తో ఒంటిగంటకు బస్సుస్టాండుకు చేరారు.

కాని......

వెళ్లవలసిన బస్సు వెళ్లిపోయింది.

* * *

ఎటుపోడానికీ తోచలేదు. సింహాచలం పెద్ద పట్టణం గాదు, పల్లెటూరూ గాదు. అప్పుడే ఒకవైపు త్రోసుకొచ్చే బస్తీ లక్షణాలు, ఒక చెంప పూర్తిగా విడిచిపోని పల్లెటూరు చిహ్నాలు కలిసి పెనుగులాడుతున్నాయి — పట్నవాసపు పురోహిత పుత్రుని పిలకా, క్రాపులాగ ... కాఫీ హోటళ్లో ఇంకా భోజనాల యేర్పాటు కాలేదు. శాస్త్రీజీకి ఏమీతోచుపోలేదు.

స్టూడెంట్సు స్టాండు ప్రక్క పడున్న ప్రాతబస్సు కొయ్యసీట్లమీద చదికిలబడ్డారు. ఫాస్టు ట్వంటీయెత్ సెంచరీ ప్రాణాలు!

అయిదు నిమేషాలు అటూ ఇటూ చూసి భద్రం అన్నాడు - "ఇక్కడికి మైలున్నర

(35-వ పేజీ చూడుడు)



# ప్రపితామహులు

(13-వ పేజీ తరువాయి)

దూరంలో మావూరు వేటపాలెంవుంది. భోజనాలుచేసి కాస్త విశ్రాంతి తీసుకుని సాయంత్రం బస్సుకు వద్దాం."

శాస్త్రీజీది విచిత్రస్వభావం. గేహా యజమానితో ఆయనకు పరిచయం లేనిచోట, ఆయనకు మంచినీరైనా వెళ్లదు. కాని విద్యార్థులు బడలి ఉన్నారు... గత్యంతరం లేక ఒప్పుకున్నారు.

● విద్యార్థులు పోరంబోకు బస్సులోంచి ఒఖిగెంతు గెంతారు.

భద్రం తండ్రి అవధాన్లుగారు. పాలెంలో ఒక సంపన్న గృహస్థు. పాతికెకరాల పొలం డెబ్భై వేలు వడ్డీవ్యాపారం సాగుతోంది. తూర్పు ఇళ్ల పంఘీణీలో కట్టిన పెద్ద లోగిలి

మధ్యాహ్నం పంటిగంట సమీపం. అవధాన్లుగారి దేవతార్చన గంట చప్పుడు వినవస్తూంది.

ఛాత్రాళితో శాస్త్రీజీ అవధాన్లుగారి సావిట్లో కొలువు పెట్టారు.

అప్పటికే ఎండ జాస్తీగావుంది. అందరి లాల్చీలు తడిసి ముద్దయిపోయాయి.

భద్రం ఒక్కసారి లోపలికెళ్లొచ్చి, "మా నాన్నగారి దేవతార్చనయి పోయింది. మనదే ఆలస్యం, మడి కట్టుకోవచ్చు" అని తలో పట్టుపంచా తెచ్చిచ్చాడు.

శాస్త్రీజీ మళ్లీ స్నానం చేయాలన్నారు. "గంగాళంలోనూ — అండాలోనూ — తేయిసాలోనూ — తోడి ఉన్నాయి" భద్రం అన్నాడు.

హేండుబ్యాగ్ లోంచి లుంగీతీసి కట్టుకొని, ఒకతువాలు పైన వేసుకొని శాస్త్రీజీ పెరట్లో కెళుతుంటే - అవధాన్లుగారప్పుడే దైవప్రార్థన ముగించి వసారాలోకి వచ్చి, "స్నానం ముగించి వేగంరండి పెడ్తారు" అన్నారు. అనేసి పీటమీద విసురుగా వెళ్లి కూర్చున్నారు.

దేవతార్చన పెట్టెనుంచి వచ్చిన సాంబ్రాణిపు ధూమం - అగరు వత్తుల సువాసనా - ఆ ప్రాంతమంతా నిండింది.

అన్నపూర్ణమ్మగారు పసుపూ కుంకాలతో, తలో మారదారు పూవుతో, అచ్చు అన్నపూర్ణాదేవిలా వచ్చింది. వడ్డించింది.

అంతా భోజనాలు చేస్తున్నారు.

అవధాన్లుగారు ఒకటిరెండు ఖచ్చితమైనటువంటి కరుళ్లు నోట్లో వేసుకొని, కుశల ప్రశ్నవతుగా అన్నారు "బాబూ! మనింటిపేరు ...కందుకూరి వారని గదూ అన్నారు. అయితే గోదావరిజిల్లా అంతటికీ పేరు మోసిన కందుకూరి వేంకటావధాన్లుగారు తమకు..."

"పితామహులు"

"అట్లా చెప్పండి." కమండలం అంత రాగిచెంబు మండమీద పెట్టుకుని గడగడ మంచినీళ్లు పుచ్చుకుని, దించి, ఆ మహానుభావుడు క్రమాంతస్వాధ్యాయి. శ్రౌతస్మార్తాల్లో నిధి. గొప్ప కుటుంబంలో పుట్టారు బాబూ!"

"కాని - ఆ బ్రాహ్మణ్యం! ఆ చదువులూ ఏవండీ ఇప్పుడూ!"

"మాది ... చిత్తగించారు...గొప్ప శిష్టకుటుంబమండి - మా ముత్తాత బ్రహ్మావధాన్లుగారంటే ఈ పట్టీకి అపర ఆపస్తంభులని వాడుక లెండి ... వేదశాస్త్రాలు జిహ్వాగ్రంలో తాండవించేవట. నిరతాగ్నిహోత్రి. అలాంటి వంశంలో జన్మించి...మా నిర్భాగ్యుడు...వెధవ... చూశారూ - మొహాన్ని బొట్టైనా లేకుండా గూడకట్లు...సిగరెట్లు ...వేషాలు...ఏం చెప్పం - లోకం అంతా

## "ప్రకాశం"

బ్రహ్మసమాజం వాళ్ళతో నిండిపోతోంది."

"............."

శాస్త్రీజీకి వెన్నులో పొడిచినట్లైంది.

భద్రం తన పితృ, తన్నే దూషిస్తున్నాడని బుర్రోంచుకున్నాడు.

మధు కళ్లు చిరచిరలాడాయి. తగిన తడాఖా తియ్యాలని నిశ్చయం చేసుకున్నాడు.

అన్నపూర్ణమ్మగారు మజ్జిగ పోస్తూ, "ఎండెక్కువ్లు కాబోలు మేష్టారికేమీ సయించలేదు" అన్నారు.

భోజనాలు పూర్తిచేసి లేచి, శాస్త్రీజీ., శిష్యశ్రేణి సావిట్లో పాలగచ్చుమీద విశ్రమించారు.

భద్రం ఏదోపనిమీదఎవరింటికో వెళ్లాడు.

కొంతసేపైనతర్వాత అవధాన్లుగారు తడి అంగవస్త్రం పై మీదేసుకొని, మడి ఉట్టిపడే వేషంతో సావిట్లో కొచ్చారు.

స్టూడెంట్సులో ఏవో గుసగుసలు, రుసరుసలు - బయలుదేరాయి. మధు అవధాన్లుగారిపై పగతీర్చుకుందుకు ఏదో ప్లాన్ వేశాడు.

అవధాన్లుగారు వారికెదురుగా కూర్చుని అన్నారు. "బాబూ! మీరంతా కాలేజీలో చదువుకుంటున్న వారేనా? మావాడూ...మీరు ఒకటే క్లాసేనా!..." ఇత్యాదిగా కొన్ని ప్రశ్నలు వేశాక, మళ్లీ అన్నారు. "అయితే మీకు కాలేజీలో ఏమేమిటి చెప్తారు?—ఏవో క్రొత్త శాస్త్రాలు చెబుతున్నారంటాడు మావాడు..."

శాస్త్రీజీ భద్రం తెచ్చిన పరుపుచుట్ట మీద ఆనుకుని పరధ్యానంగా విశ్రమిస్తున్నారు. మాగన్నుగా ఉంది.

ప్రకాశం అందుకున్నాడు—"చరిత్ర - భూగోళం - గణితశాస్త్రం మొదలైనవేవో చెప్తారు. దానికేం గానీండి. మా మధు దగ్గర ఒక నూతన విద్యఉంది. అది మీరు ముఖ్యంగా వినదగ్గది. ఏమిటంటే అతడు దేహాంతరగతులైనవారు అతడితో మాట్లాడతాడు. అంటే మన పితృదేవతలను ఆహ్వానించి. మాట్లాడతాడు. పితృదేవతుల అభిరుచులు, అభిప్రాయాలు అన్నీ తెలుసుకోడం, బ్రతికున్న వారితోటి లాగే ఇష్టాగోష్ఠి జరపడం, ఈ ప్రజ్ఞతో మావాడు చాలా మందిని వినోదింపజేస్తుంటాడు. దాంట్లో మావాడిది క్రొత్త తరహా."

అవధాన్లుగారు ఎప్పుడూ ఈ సంగతి విన్లేదు. అత్యాశ్చర్యం కలిగింది. అదేదో ఎలాగైనా చూడాలనిపించింది. "ఈ ఆంగ్లేయవిద్యవల్ల ఎన్ని వింత విషయాలు వింటున్నాం!—బాబూ అలా మాట్లాడానికి ఏదో ఒక వేళని ఉంటుందిగా మోసు!..." అన్నారు.

ప్రకాశం—"అట్టే అక్కర్లేదండి—మావాడెప్పుడు కావలిస్తే అప్పుడే ఆహ్వానింప చేయగలడు. మీ పెద్దలనెవరినైనా ఆహ్వానించి చూస్తారా?... పేరుచెప్పండి" అన్నాడు.

"అయితే - మా ప్రపితామహులు జగ్గావధాన్లుగారితోటే మాట్లాడాలని కుతూహలంగా ఉంది." అన్నారు అవధాన్లుగారు స్థిమితంగా కూర్చుని.

"మధూ" ప్రకాశంపిలిచాడు. అతను ముందుకొచ్చి పద్మాసనంమీద సీరియస్‌గా కూర్చున్నాడు. మేజిక్ చేస్తున్నట్లు,మధు ముఖం మీద మూడుసార్లు చెయ్యి త్రిప్పి, ప్రకాశం అన్నాడు — "బాబుగారూ ప్రపితామహుని ఆహ్వానిస్తున్నాడు. వారు మనకంటే పెద్దలు గనక ఏమైనా అన్యాపార్థం చేసుకోగూడదు. మధ్యలో కదిలితే అ

మిమ్మల్నీ మమ్మల్నీ కూడా శపించివేస్తారు. తరువాత మీ యిష్టం."

"అమ్మబాబోయ్! ఎంతమాట! మంచో చెడుగో విద్దె చూడాలనే కుతూహలం... కలిగింది!" అన్నారు అవధాన్లుగారు.

మధుధ్యాననిమీలితాక్షుడై, మూడు ఊగు లాగి మాట్లాడబోతున్నాడు. స్టూడెంట్సు ముసిముసి నవ్వుల్తో పరికిస్తున్నారు. శాస్త్రీజీ ఈ గందరగోళానికి లేచిపోయి చూశారు. వ్యవహారం ఏమిటో గ్రహించి, వచ్చే నవ్వు అపుకుని దీక్షగా చూస్తున్నారు.

మధు ఆవేశంలో అన్నాడు- "అబ్బా! మళ్ళీ ఎన్నాళ్ళకి నరలోకానికి రావలసొచ్చింది ... అంతా మారిపోయింది... ఒక్కడూ నిజమైన శ్రోత్రియాచారపు బాపడు కనపడ్డంలేదు. మా కుటుంబ పరిస్థితి ఎలాగుందో ... ఎవరయ్యా నన్నిక్కడి కాహ్వానించింది?"

అవధాన్లుగారి ఆశ్చర్యం ఇంతింతని చెప్పలేము - "తాతగారూ ... నేనండి శ్రీనాథ ధాన్లని..." అన్నారు - ఉత్సాహంతో.

"శ్రీనూ...ఎన్నాళ్ళకి చూచానురా మళ్ళీ నిన్ను...ఎంత ప్రయోజకుడి వయ్యావు! - ఎన్ని భూములు సంపాదించావు! - ఎంత డబ్బు నిలవ చేశావు! గొప్ప గృహస్థు వనిపించుకున్నావు!"

అవధాన్లుగారి ముఖం వికసిస్తోంది.

"కాని - మాపొట్టను పుట్టి ఇంత నిర్భాగ్యుడివౌతావనుకోలేదు."

అవధాన్లుగారు త్రుళ్ళిపడి చూశారు.

"ఉపనయనం అయినవెంటనే, 'స్వాధ్యాయాన్న ప్రమదితవ్యమ్' అన్న వేదప్రమాణం చెప్పకున్నావురా?" మధు తన ఒంగా సెకండ్ లాంగ్వేజ్ అయిన సంస్కృతంలో అన్నాడు.

ఈ ఉపనిషద్వాక్యం ఉచ్చరించేసరికి, అవధాన్లుగారికి ముచ్చెమటలూ పోశాయి.

"మానాడు ఎనభైనాలుగు పన్నాలూరాని వాణ్ణి పంక్తి బాహ్యుడుగా చూసేవాళ్లంరా! యావజ్జీవం హోష్యామి అని ప్రమాణంచేసి, ఒక్కనాడైనా అగ్నిహోత్రం చేసిన పాపాన పోయావు? తద్దినం నాడు ప్రాయశ్చిత్తంతో తప్పు! ఇప్పుడు నువ్వీ ప్రాంతానికి ఒక సనాతన ధర్మ ప్రతినిధి వట గదూ! సనాతన ధర్మంఅంటేనీకేకాదు ఈచుట్టూ పదిమైళ్లలో ఎవరికైనా తెలుసు! అజ్ఞానులదగ్గర నీవు ఘనుడివి! తల గొరిగి పిలక పెట్టడంలోనే సనాతన ధర్మం పిడిస్తే సనాతన మతస్థుడు కానివాడెవడ్రా! 'దేవ పితృ కార్యాభ్యాం న ప్రమదితవ్యం' అని శ్రుతి ఘోషిస్తూంటే - కోర్టు వ్యవహారాల మీద ఉండే శ్రద్ధ నీకు ఒకనాడైనా ప్రపితృ కార్యం మీద ఉందా నాయనా? బ్రాహ్మడికి వడ్డీ వ్యాపారమేమిట్రాబాబూ! కుసీద వృత్తి సర్వశాస్త్ర నిషిద్ధంకాదుట్రా! ఇంత శ్రోత్రియ కుటుంబంలో పుట్టి నీవు చెడడమే కాకుండా, కుర్రవెధవకు హూణవిద్య చెప్పిస్తున్నావూ? - అవునులే! నీకేలేని బ్రాహ్మణ్యం వాడికెలా తెలుస్తుంది? నీ కొడుకు వాడూ! ఇంతకూ నిన్న నవలసిన పనేముంది? అంతా కలియుగంరా బాబూ!"


మెల్లగా మధుకళ్లు విప్పి చూశాడు. అవధాన్లుగారి మొహాన కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు. ఆయన రుసరుసలాడుతూ దిగ్గునలేచి ఏ వైపూ చూడకుండా-ఇంట్లోకి పోగానే, విద్యార్థులంతా మధు మీదపడి ఏకనవ్వే!

"ఉండండిరా! పితృలోక బడలికింకా తీరలేదు." అని తమాషాగా జవాబుచెప్పి, "మేష్టారూ సామాను సర్దమన్నారా?" అన్నాడు సవినయంగా.

శాస్త్రీజీ ఉక్కిరి బిక్కిరిగా నవ్వుతూ "చాల్లేవోయ్! - ముసలాడిమీద ఎంత కసి తీర్చుకున్నావ్!" అన్నారు, హేండ్‌బాగ్ సవరించుకుంటూ.

భద్రం వచ్చి ఈ హాస గందరగోళం చూచి నిలుచుండగా శాస్త్రీజీ అన్నారు. "లేవండి! బస్సు టైమవుతూంది."

* * *



ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, మాగ్డలెన్ కళాశాల గోపురం